సాక్షి గ్రేటర్ వరంగల్

(హనుమకొండ - వరంగల్)

శనివారం । 27 । జనవరి । 2024



16 కిలోల గంజాయి స్వాధీనం

కాజీపేట రైల్వే జంక్షన్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఓ వ్యక్తి వద్ద 16 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు. - 8లో▸



మహానగర అభివృద్ధికి కృషి

వరంగల్ మహానగర అభివృద్ధికి కృషి చేస్తామని జీడబ్ల్యూఎంసీ కమిషన్ షేక్ రిజ్వాన్ బాషా పేర్కొన్నారు. - 8లో▸

గరిష్టం/కనిష్టం $32^0/17^0$

వాతావరణం

ఉదయం చల్లని వాతావరణం ఉంటుంది. మధ్యాహ్నం సమయంలో సాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. రాత్రి పూట చలి తీవ్రత మరింత పెరుగుతుంది.

న్యూస్‌రీల్

నేడు సెమినార్

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ, తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, తెలంగాణ ప్రభుత్వ ఈఎఫ్ అండ్ టి డిపార్టుమెంట్ సంయుక్తంగా ఈనెల 27న 'ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ కెరీర్స్ ఇన్ ఐపీఆర్ అవేర్‌నెస్' అనే అంశంపై సెమినార్ నిర్వహిస్తున్నారు. పరిపాలనా భవనం సెనేట్‌హాల్‌లో ఉదయం 10.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో కేయూ వీసీ తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాస్‌రావు పాల్గొంటారన్నారు. 'ఇంపార్టెన్స్ ఆఫ్ పేటెంట్స్ అండ్ డిజైన్ ఫర్ అకాడమీ' అనే అంశంపై హెడ్ లీగల్ అండ్ ఐపీఆర్ సుభాజిత్‌సాహా ప్రసంగిస్తారని తెలిపారు.

కేయూలో నేడు ఓరియంటేషన్ ప్రోగ్రాం

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాలలో డిగ్రీ (బికాం, బీబీఏ) అధ్యాపకులకు రిపోర్టు రైటింగ్‌పై ఈనెల 27న ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు కళాశాల బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ కట్ల రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల సెమినార్ హాల్‌లో మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి వీసీ తాటికొండ రమేష్, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్, విభాగం అధిపతి ఆచార్య ఎస్.నరిసింహాచారి, డీన్ ఆచార్య పి.అమరవాణి, ఆచార్య పి.వరలక్ష్మి, అడ్జంట్ ఆచార్యులు కృష్ణమాచార్యులు పాల్గొంటారని పేర్కొన్నారు.

భారతీయులంతా ఒక్కటే..



కాజీపేట రూరల్: భారతీయులంతా ఒక్కటే.. ఐక్యత చాటి దేశాభివృద్ధికి తోడ్పడాలని రైల్వే ఎలక్ట్రిక్ షెడ్ సీనియర్ డీఈఈ, ఇన్‌స్టిట్యూట్ చైర్మన్ ప్రశాంత్‌కృష్ణసాయి అన్నారు. కాజీపేట రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఆయన త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం ఇటీవల నిర్వహించిన క్రికెట్ పోటీల విజేతలకు రైల్వే కమ్యూనిటీహాల్‌లో డీజిల్‌షెడ్ సీనియర్ డీఎంఈ స్వరాజ్‌కుమార్‌తో కలిసి బహుమతులు ప్రదానం చేశారు. సెక్రెటరీ దేవులపల్లి రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు పుట్టినిల్లు ఓరుగల్లు

ఖిలా వరంగల్: కవులు, కళాకారులకు ఓరుగల్లు పుట్టినిల్లు అని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సీపీ అంబర్ కిషోర్ ఝూ, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, మహేందర్‌జీ, టీఎస్ ఎన్పీడీసీఎల్ సీఎండీ అరుణ్‌రెడ్డి, డీసీపీ రవీందర్‌తో కలిసి కలెక్టర్ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించి మాట్లాడారు. సమాజాన్ని చైతన్యపరిచే శక్తి కళలకు ఉందని, నైపుణ్యం కలిగిన కళాకారులు జిల్లాలో అనేక మంది ఉన్నారని తెలిపారు. దేశభక్తి, రాష్ట్ర ఆవిర్భావం ఫలాలను పాటలు, నృత్య రూపంలో ప్రదర్శించారని తెలిపారు. ఆర్డీఓ వాసుచంద్ర, కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, డీఎంహెచ్ఓ వెంకటరమణ, డీపీఆర్ఓ ఎండీ అయూబ్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

సమరయోధులను స్ఫూర్తిగా తీసుకోవాలి

కరీమాబాద్ : స్వాతంత్య్ర సమరయోధులను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పిలుపునిచ్చారు. వరంగల్ కలెక్టరేట్ ఆవరణలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించడంతో పాటు మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ చరిత్రలో జనవరి 26వ తేదీకి ప్రత్యేకత ఉందన్నారు. ప్రజలే పాలకులుగా గణతంత్ర రాజ్యంగా ఏర్పడిన రోజు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ వాసుచంద్ర, కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, ఎన్నికల సూపరింటెండెంట్ విశ్వనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలకు సన్నద్ధత

- నేడు హైస్కూల్ హెచ్ఎంల సమావేశం

విద్యారణ్యపురి: ఈ ఏడాది మార్చిలో జరిగే పదో తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులను సన్నద్ధం చేయడానికి అధికారులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు హనుమకొండ జిల్లాలోని ప్రభుత్వ, జిల్లాపరిషత్, కేజీబీవీలు, మోడల్, రెసిడెన్షియల్ స్కూల్స్ హెచ్ఎంలతో ఈనెల 27న సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు డీఈఓ ఎండీ.అబ్దుల్‌హై ఒక ప్రకటనలో తెలిపారు. వందశాతం ఫలితాలు సాధించేలా కొంతకాలంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. స్లిప్‌టెస్టుల్లో విద్యార్థులకు వచ్చిన ఫలితాలను బట్టి హెచ్ఎంలతో ఆయా హైస్కూళ్ల వారీగా కలెక్టర్ సమీక్షించనున్నారు.





పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ జెండా ఎగురవేసి వందనం చేస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్, సీపీ అంబర్ కిషోర్ ఝూ. (ఇన్‌సెట్‌లో) మాట్లాడుతున్న కల్టెకర్

అభివృద్ధి.. సంక్షేమం

- ప్రభుత్వ పథకాలతో పేదలకు మేలు
- అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధికి కృషి
- గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ సిక్తా పట్నాయక్



వేదికపై హనుమకొండ కలెక్టర్, ఎమ్మెల్యే, సీపీ, బల్దియా కమిషనర్, అదనపు కలెక్టర్లు, తదితరులు

హన్మకొండ అర్బన్: పేదల అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన సాగుతోందని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా హనుమకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్.. పోలీసు వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్య్ర సమరయోధులను సత్కరించి సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ పనితీరు కనబర్చిన ఉద్యోగులకు, ఎన్జీవోలకు పనితీరును బట్టి ప్రశంసాపత్రాలు అందజేశారు. తర్వాత రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తన ప్రసంగంలో వివరించారు.

మహాలక్ష్మి పథకం..

ప్రభుత్వం ప్రజలకు ఇచ్చే హామీలు నెరవేర్చే క్రమంలో మహిళలు, ట్రాన్స్ జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని, ఇప్పటి వరకు జిల్లాలో 43.39 లక్షల మంది జీరో టికెట్ ద్వారా ప్రయాణం చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. తెలంగాణ సర్కారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలకు జిల్లా వ్యాప్తంగా 2,50,367 దరఖాస్తులు రాగా.. వాటిని స్వీకరించి ఆన్‌లైన్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కొనసాగింపుగా కలెక్టరేట్‌లో ప్రతీ సోమవారం ప్రజావాణి ఉంటుందని చెప్పారు.

ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు..

పేదల ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆరోగ్య శ్రీ పథకం పరిమితి రూ.10 లక్షలకు పెంచుతూ చేపట్టిన కార్యక్రమాన్ని జిల్లాలో లాంఛనంగా డిసెంబర్ 9న ప్రారంభించామన్నారు. జిల్లాలో ఐదు ప్రభుత్వ, 37 ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నదని చెప్పారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ కోసం బ్యాంకుల నుంచి వివరాలు సేకరించే ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో పండిన ధాన్యాన్ని 152 కొనుగోలు కేంద్రాల ద్వారా 77,380 టన్నులు సేకరించామని, ఇందుకు సంబంధించి రూ.159 కోట్లు ఆన్‌లైన్ ద్వారా రైతుల



గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్



స్వాతంత్య్ర సమరయోధులను సన్మానిస్తున్న కలెక్టర్

ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు.

పంచాయతీలకు రూ.17.44 కోట్లు విడుదల

జిల్లాలోని గ్రామ పంచాయతీలకు ప్రస్తుత 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి ఈ ఆర్థిక సంవత్సరం రూ.17.44 కోట్లు విడుదల చేశామన్నారు. అలాగే రాష్ట్ర ఆర్థిక సంఘం నుంచి రూ.2.27 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు.

మహానగర అభివృద్ధికి..

మహా నగరపాలక సంస్థ పరిధిలో 2014 నుంచి ఇప్పటి వరకు రూ.402 కోట్లతో 3,814 అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద 244 పనులు గుర్తించి 34 పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఇతర అభివృద్ధి పనులు ప్రగతిలో ఉన్నాయని, స్మార్ట్ సిటీ పథకం కింద రూ.950 కోట్లతో 74 పనులు చేపట్టినట్లు చెప్పారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

గణతంత్ర వేడుకల్లో భాగంగా మల్లికాంబ మనోవికాస కేంద్రం, లష్కర్‌బజార్ బాలిక ఉన్నత పాఠశాల, భీమారంలోని దివ్య జ్యోతి, కేజీబీవీ తదితర పాఠశాలల విద్యార్థుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులకు కలెక్టర్ ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ, అదనపు కలెక్టర్లు రాధిక గుప్త, మహేందర్‌జీ, ట్రెయినీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, ఆర్‌డీఓ రమేష్, డీఆర్‌డీఓ శ్రీనివాస్‌కుమార్, డీఎంహెచ్ఓ సాంబశివరావు, డీపీఓ జగదీష్, జిల్లా సంక్షేమాధికారి మధురిమ, వివిధ శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



సాంస్కృతిక ప్రదర్శన ఇస్తున్న కస్తూరిబా గాంధీ హైస్కూల్ విద్యార్థినులు





జాతీయ జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న కలెక్టర్ ప్రావీణ్య. (ఇన్‌సెట్‌లో) మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

అన్ని వర్గాలకు సామాజిక న్యాయం

- జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యం
- ఆరు గ్యారంటీలతో పేదల సంక్షేమం
- గణతంత్ర వేడుకల్లో వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య



ఖిలా వరంగల్ మధ్యకోటలో నిర్వహించిన వేడుకల్లో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న పలుశాఖల అధికారులు

ఖిలా వరంగల్: అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం.. సమాన అవకాశాలు.. జిల్లా సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఖిలా వరంగల్ మధ్యకోటలోని ఖుష్ మహల్ మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్.. స్పెషల్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన తర్వాత ఓపెన్‌టాప్ వాహనంలో పరేడ్‌ని సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో 45శాతం ప్రయాణికుల సంఖ్య పెరిగిందని చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రతీ లబ్ధిదారుకు రూ.10లక్షల విలువైన వైద్యం, ఆరోగ్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. నగరంలో రూ.80కోట్ల వ్యయంతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు.

అభివృద్ధి పథంలో..

డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు జిల్లాలో 391 ప్రజాపాలన, అభయహస్తం సభలు నిర్వహించి 2,89,960 దరఖాస్తులు స్వీకరించి కంప్యూటరీకరించినట్లు కలెక్టర్ చెప్పారు. గ్రామీణ పేదరిక నిర్మూలన పథకం కింద జిల్లాలో ప్రతినెలా రూ.28.70 కోట్ల వెచ్చించి 1,26,568 మందికి వృద్ధాప్య, దివ్యాంగుల, వితంతు, కల్లుగీత, బీడీ కార్మికులు, ఒంటరీ మహిళలకు ఆసరా పెన్షన్లు అందస్తున్నామన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద 69,497 మంది కూలీలకు 15లక్షల పనిదినాలు కల్పించి రూ.26కోట్లు వేతనం అందించినట్లు తెలిపారు. జిల్లాలో 2,66,679 మంది లబ్ధిదారులకు 509 రేషన్ షాపుల ద్వారా ప్రతినెలా 49.842 క్వింటాళ్ల బియ్యం ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు.

వ్యవసాయ రంగం..

శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు నుంచి కాకతీయ కాల్వ స్టేజీ-1 ద్వారా ఖరీఫ్, రబీ సీజన్లలో 70,379 ఎకరాలు, స్టేజీ-2 ద్వారా 22,045 ఎకరాలు, పాకాల చెరువు ద్వారా 18,193 ఎకరాలు, చిన్న నీటి పారుదల శాఖ ద్వారా 815 చెరువుల కింద ఖరీఫ్‌లో 65,695 ఎకరాలు, రబీలో 45వేల ఎకరాలకు సాగునీరు అందించామన్నారు. రూ.14.85 కోట్ల వ్యయంతో ఎనిమిది చెక్ డ్యాములు నిర్మించినట్లు చెప్పారు. జిల్లాలో 798 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి 1,818 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటామని, 1,320 ఎకరాల్లో సేద్యం, పండ్లతోటల పెంపకం చేసినట్లు వివరించారు. అనంతరం విధుల్లో ఉత్తమ పనితీరు కబనరిచిన 224 మంది అధికారులు, ఉద్యోగులకు సేవా అవార్డులను ప్రదానం చేశారు. అంతకు ముందుగా జిల్లా మంత్రి కొండా సురేఖ, శాసనమండలి



పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య



స్టాల్‌లో కాటన్ వస్త్రాల గురించి తెలుసుకుంటున్న కలెక్టర్

డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులకు కలెక్టర్ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఈస్ట్‌జోన్‌డీసీపీ రవీందర్ యాదవ్, ఆర్డీఓ వాసుచంద్ర, ఏఓ శ్రీకాంత్, తహసీల్దార్లు నాగేశ్వర్‌రావు, ఎక్బాల్,ఏసీపీలు బోనాల కిషన్,సతీష్ బాబు, తిరుమల్‌రావు, ఇన్‌స్పెక్టర్లు సురేష్ గౌడ్, వెంకటేశ్వర్లు, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.


ఆకట్టుకున్న స్టాల్స్..

ఖుష్ మహల్ మైదానంలో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను కలెక్టర్ ప్రావీణ్య సందర్శించారు. స్టాల్స్ నిర్వాహకులు సంక్షేమ పథకాలు అమలు తీరు, పురోగతిని వివరించారు. పశుసంవర్ధకశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, పరిశ్రమల కేంద్రం, చేనేత వస్త్ర ప్రదర్శన, టీఎస్ఆర్టీసీ, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ, సఖీ కేంద్రం, ఉమేన్ డెవలప్‌మెంట్,చైల్డ్ వెల్ఫేర్స్‌డిపార్ట్‌మెంట్,వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమలశాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను కలెక్టర్ ఆసక్తిగా తిలకించి అధికారులను అభినందించారు.

ఉత్తములకు ప్రశంసలు - వివరాలు 8లో▸

అలరించిన నృత్య ప్రదర్శనలు

గణతంత్ర వేడుకల్లో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు అలరించాయి. జీహెచ్ఎస్ కరీమాబాద్, జెడ్ఎంఎస్ వరంగల్, కేజీబీవీ గీసుగొండ, చెన్నారావుపేట, టీఎస్ఎంఎస్ వంచనగిరి పాఠశాలల విద్యార్థుల ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.




నృత్యం చేస్తున్న కేజీబీవీ చెన్నారావుపేట విద్యార్థినులు

దేశవ్యాప్త బంద్‌ను జయప్రదం చేయాలి

- స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పి.రవీందర్ రెడ్డి


హన్మకొండ: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న తలపెట్టిన దేశవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని సీఐటీయూ అనుబంధ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి రవీందర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ తీసుకున్న నిర్ణయంలో భాగంగా ఆర్టీసీ కార్మికుల సమస్యలపై అధ్యయనం చేసేందుకు హనుమకొండకు వచ్చిన రవీందర్‌రెడ్డి వరంగల్-1, 2, హనుమకొండ డిపోల్లో కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిభారం పెరిగిందని, ఇష్టానుసారంగా బస్సు షెడ్యూల్‌లు నిర్ణయిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని కార్మికులు తెలిపినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెర



వరంగల్-1 డిపోలో మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి

వేర్చలేదని, రెండు పీఆర్‌సీలు అమలు చేయాల్సి ఉండగా ఇప్పటికీ దీనిపై ప్రభుత్వం నుంచి స్పష్టత లేదన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో ప్ర యాణికుల సంఖ్య పెరిగి కార్మికులపై భారం పడుతున్నదని చెప్పారు. అధ్యయనం చేసిన కార్మికుల సమస్యలను పుస్తకం రూపంలో తీసుకురానున్నట్లు వివరించారు. ఫెడరేషన్ రీజియన్ అధ్యక్షుడు రాంచందర్, కార్యదర్శి ఎల్లయ్య, కోశాధికారి శ్రీనివాసులు, వరంగల్-1, 2, హనుమకొండ డిపోల అధ్యక్ష, కార్యదర్శులు గిరి, చారి, రమణ, వై.శ్రీనివాస్, పి.కృష్ణమూర్తి, పి.మహేందర్ పాల్గొన్నారు.







పాడుతున్న రామ్ మిర్యాల, నృత్యం చేస్తున్న కళాకారులు, తిలకిస్తున్న విద్యార్థులు

రామ్ ప్రోనైట్ అదుర్స్

ఎస్సార్ యూనివర్సిటీ ప్రాంగణంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న స్పార్క్‌ల్-24 వేడుకలు శుక్రవారం ముగిశాయి. చివరిరోజు రామ్ మిర్యాల 'ప్రోనైట్' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'చిట్టీ నీ నవ్వంటే, మనసు విరిచావే రాధికా'.. అంటూ రామ్ ఆలపించిన పాటకు విద్యార్థులు కోరస్ కలిపి సందడి చేశారు. గాయకుడు శ్రీనివాస్ పాటలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు మహాభారతంలోని ద్రౌపది వస్త్రాపహరణ నాటకం ప్రదర్శించారు. కార్యక్రమాల్లో విజేతలకు ఎస్సార్ వర్సిటీ చాన్సలర్ వరదారెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. వీసీ దీపక్ గార్గ్, రిజిస్ట్రార్ అర్చనారెడ్డి పాల్గొన్నారు.

- హసన్‌పర్తి

ఉత్తములకు ప్రశంసలు


రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ రాజేశ్ గాంధీకి ప్రశంసపత్రం ఇస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

గణతంత్ర దినోత్సవం సందర్భంగా హనుమకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన ఎంపిక చేసిన ఉత్తమ అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య ప్రశంసపత్రాలు అందజేశారు. ఆయా జిల్లాల్లో వేర్వేరుగా నిర్వహించిన వేడుకల్లో జిల్లా స్థాయి ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి, స్టాఫ్ ఫొటోగ్రాఫర్లు, హనుమకొండ, వరంగల్


ఎంజీఎం సూపరింటెండెంట్ చంద్రశేఖర్‌కు ప్రశంస పత్రం ఇస్తున్న వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య


హరిప్రసాద్, జీఎం, ఇండస్ట్రీస్ | అబ్దుల్ హై, డీఈఓ, హనుమకొండ | నాగేశ్వర్‌రావు, డీసీఓ | సత్యనారాయణరెడ్డి, సీపీఓ | జి.రాజు, డీడీ, ట్రెజరీ | పి.సురేష్, డీఈ, ఆర్అండ్‌బీ | కె.సత్యనారాయణ, ఏఓ, రెవెన్యూ


బి.విశ్వనారాయణ, సూపరింటెండెంట్ | ఎన్.రంజిత్, డీటీ | శ్రీధర్, సీసీ, కలెక్టర్ | ఎల్.సురేందర్, ఆఫీస్ సబార్డినేట్ | ఇక్బాల్, తహసీల్దార్, వరంగల్ | వి.విజయసాగర్, తహసీల్దార్, వర్ధన్నపేట | జి.శారద, ఆర్‌ఐ


అనిత, సీనియర్ అసిస్టెంట్, రెవెన్యూ | మురళీకృష్ణ, సీనియర్ అసిస్టెంట్, రెవెన్యూ | ఎండీ యాకుబ్, జామీదార్, రెవెన్యూ | జె.మల్లయ్య, అటెండర్, రెవెన్యూ | అష్రఫ్, అటెండర్, రెవెన్యూ | భావ్ సింగ్, తహసీల్దార్, కాజీపేట | దశరథంరెడ్డి, ఆర్‌ఐ, కాజీపేట


విద్యశ్రీ, సర్వేయర్ | జె.సుగుణ, ఎంపీఎస్ఓ | టి.కుమార్, సీసీ | జి.యాకమ్మ, కానిస్టేబుల్ | ఎం.సురేష్‌కుమార్, అడిషనల్ డీసీపీ | పి.అనంతయ్య, ఏసీపీ | జి.హిమబిందు, జూనియర్ అసిస్టెంట్


జ్యోతివరలక్ష్మీదేవి, తహసీల్దార్, దామెర | జి.నాగరాజు, తహసీల్దార్, నడికూడ | ఈ.వి.శ్రీనివాస్, సోషల్ వర్కర్ | రామస్వామి, ఆర్‌ఐ, ఐలండ్‌టీఆర్ | యాకూబ్ పాషా, ఆఫీస్ సబార్డినేటర్ | పి.వేణు, ఫొటోగ్రాఫర్, ఐలండ్‌పీఆర్ | శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్, డీఆర్‌డీఏ


ఎ.రమేష్, ఐటీ మేనేజర్ | పి.అవినాష్, టీపీబీఓ | ఎస్.సరిత, ఏఈఓ | కిరణ్‌రాజ్, మెడికల్ ఆఫీసర్ | బి.రమేష్, చీఫ్ హార్టికల్చర్ ఆఫీసర్ | ఎం.సునీత, ఎంపీహెచ్‌ఏ | వి.సాయిచరణ్, అడిషనల్ డీఆర్‌డీఓ


స్నేహలత రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ | పి.కుమార్ రూప, ప్రొఫెసర్, కేఎంసీ | ఎ.కృష్ణవేణి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ | ఆర్.లక్ష్మీప్రసన్న, ఎంపీడీఓ | డాక్టర్ సుధాకర్ | వెంకటయ్య, ఈఓ, వేయిస్తంభాల గుడి | సీహెచ్ స్వాతి, సీనియర్ అసిస్టెంట్


బి.నర్సయ్య, సివిల్ సర్జన్, వర్ధన్నపేట | ఫ్లోరెన్స్ పద్మశ్రీ, నర్సింగ్ సూపరింటెండెంట్ | సి.మమతారెడ్డి, ప్రొఫెసర్ | రమాదేవి, డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్ | ఎం.ప్రదీప్‌కుమార్, డీఈ, మిషన్ భగీరథ | సీహెచ్ రవీంద్రనాథ్, డీఈఈ | ఎం.సదానందం, ఎఫ్ఆర్ఓ, వరంగల్


ఎం.లక్ష్మణ్, 108 జిల్లా కోఆర్డినేటర్ | ఆర్.ప్రకాష్, ఆప్తాల్మిక్ అధికారి | బి.చైతన్య, 108 సిబ్బంది | ఎల్.బాలాజీ, 108 సిబ్బంది | కె.సునీల్, 102 కెప్టెన్ | మహ్మద్ సర్వర్ మియా, పాతలాజిస్ట్ | రామేశ్వర్‌రావు, స్వచ్ఛంద సేవ


జి.రాంరెడ్డి, జెడ్పీ సీఈఓ | శారద, జూనియర్ అసిస్టెంట్ | ఎండీ.అబ్దుల్‌అలీ, డీపీఆర్ఓ | జి.అప్పిరెడ్డి, డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేటిక్స్ ఆఫీసర్ | ఈ.రజిత, మండల సర్వేయర్ | ఎండీ.చాంద్ పాషా, చైన్‌మెన్ | వి.క్రాంతికుమార్, ఇన్‌స్పెక్టర్, మామునూరు

ప్రాణం మీదికి తెచ్చిన క్షణికావేశం



- సమక్క జాతరలో వర్కర్ల మధ్య గొడవ
- బార్ యజమాని బంధువు మందలింపు
- పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం
- 80శాతం కాలిన శరీరం.. పరిస్థితి విషమం

ఎస్ఎస్‌తాడ్వాయి/ఖిలా వరంగల్: విహార యాత్ర విషాదంగా మారింది. మద్యం మత్తులో వర్కర్ల మధ్య చోటుచేసుకున్న స్వల్ప ఘర్షణ.. బార్ యజమాని బంధువు మందలింపు ఆత్మహత్యయత్నానికి దారితీసింది. ములుగు జిల్లా మేడారం జాతరలో శుక్రవారం జరిగిన ఘటన వివరాలు స్థానికులు, బంధువుల కథనం ప్రకారం.. హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండకు చెందిన మడిపెల్లి సతీష్(28) కొంతకాలంగా వరంగల్ కరీమాబాద్‌లోని ఓ బార్‌లో వర్కర్‌గా పనిచేస్తున్నాడు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వర్కర్ల అభ్యర్థన మేరకు శుక్రవారం తెల్లవారుజామున బార్ యజమాని ఓ వాహనంలో వర్కర్లను సమ్మక్క,సారలమ్మ దర్శనానికి పంపించారు. వారి వెంట బార్ యజమాని బంధువు కత్తి దేవేందర్ వెళ్లారు. ఉదయం అమ్మవార్ల దర్శనం అనంతరం మేక కోసి వంటలు చేసుకున్నారు. అందరు కలిసి మద్యం తాగుతుండగా.. అక్కడికి ఓ యాచకుడు రాగా.. అందరూ అతడిని తిట్టారు. తోటి వర్కర్ల తీరుపై అసహనం వ్యక్తం చేసిన సతీష్ భిక్షగాడికి రూ.50 అందజేశాడు. ఈ క్రమంలో మద్యం మత్తులో ఉన్న వర్కర్లు.. సతీష్ మధ్య ఘర్షణ జరిగింది. దీంతో అక్కడే ఉన్న బార్ యజమాని బంధువు మందలించాడు. యజమాని బంధువు అయితే నన్ను తిడతాడా అంటూ మనస్థాపానికి గురైన సతీష్ భోజనం చేయకుండానే బయటకు వెళ్లి ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. విషయం తెలిసిన పోలీసులు అక్కడికి చేరుకుని వివరాలు సేకరించి 80శాతం కాలిన గాయాలైన సతీష్‌ను 108 వాహనంలో ములుగు ఆస్పత్రికి పంపించారు. వైద్యుల సూచన మేరుగైన వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అతడి పరిస్థితి విషమంగానే ఉందని వైద్యులు చెబుతున్నారు.


ఎంజీఎంలో చికిత్స పొందుతున్న సతీష్

విద్యార్థినికి చేదు అనుభవం

- బస్సుల్లో తిరగడం అమ్మాయిలకు ఫ్యాషనైందంటూ మహిళా కండక్టర్ వెటకారం

పరకాల : కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సులో ప్రయాణ సదుపాయం కల్పించడం ఏమో కానీ ఓ విద్యార్థికి మహిళా కండక్టర్ నుంచి చేదు అనుభవం ఎదురైంది. నడికూడ మండలం నర్సక్కపల్లెకు చెందిన విద్యార్థిని మేఘన పరకాల నుంచి హుజురాబాద్ వెళ్లే బస్సెక్కింది. అయితే ఉచిత ప్రయాణం కావడంతో విద్యార్థిని తన వద్ద ఉన్న ఆధార్ కార్డు చూపించింది.. దీంతో మహిళ కండక్టర్ ఫొటో మార్చుకుంటే ఏమవుతుంది.. చిన్నప్పటి కార్డు ఉందా అంటూ వెటకారంగా మాట్లాడింది. కాగా తాను అప్‌డేట్ చేసుకున్నానని చెప్పిన పట్టించుకోలేదని.. అలా మాట్లాడకండి అవసరమైతే డబ్బులు తీసుకొమ్మని చెప్పింది. పైసలు ఎక్కువైనాయా.. అయిన కాలేజీ అమ్మాయిలకు పనిపాట లేకుండా బస్సులో తిరగడం ఫ్యాషనైందనడంతో బస్సులోనే ఆ విద్యార్థి కంటతడి పెట్టుకుంది. ఈ విషయాన్ని తన తండ్రికి ఫోన్‌లో తెలియజేయగా అతను పరకాల ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదు చేసేందుకు డిపోకు చేరుకున్నాడు. డీఎం కొత్త బస్సుల ప్రారంభోత్సవం బిజీగా ఉండటంతో అక్కడే ఉన్న కొందరు ఆర్టీసీ ఉద్యోగులు మరోసారి అలా జరగకుండా చూసుకుంటామంటూ నచ్చజెప్పారు. అయితే ఓ వైపు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి కొత్త బస్సులు ప్రారంభిస్తుండగా ఈ సంఘటన జరగడం విశేషం. ఈ విషయంపై ఆర్టీసీ డీఎం రవిచంద్ర దృష్టికి సాక్షి తీసుకెళ్లగా ఆధార్ అప్‌డేట్ చేసుకొమ్మని చెప్పడంలో తప్పులేదన్నారు. బాలిక ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

మహానగర సమగ్రాభివృద్ధికి కృషి

- బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా
- ప్రధాన కార్యాలయం ఆవరణలో గణతంత్ర వేడుకలు


గణతంత్ర వేడుకల్లో మాట్లాడుతున్న బల్దియా కమిషనర్ షేక్‌రిజ్వాన్ బాషా

వరంగల్ అర్బన్: మహా నగర సమగ్రాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని గ్రేటర్ వరంగల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఎగుర వేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఎందరో మహనీయుల ప్రాణ త్యాగంతో స్వరాజ్యం సిద్ధించిందని, వారి త్యాగాల పునాదులపై సాధించుకున్న స్వాతంత్ర్యానికి అసలైన సార్థకత చేకూరాలంటే.. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు మహనీయుల ఆశలు, ఆశయాలను నెరవేర్చాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలోని అన్నివర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే ఆరు గ్యారంటీల కార్యాచరణలో ఇప్పటికే రెండు పథకాల అమలులోకి వచ్చాయన్నారు. 66 అధికార బృందాల ద్వారా ప్రజాపాలన–అభయ హస్తం వార్డు సభలు నిర్వహించి 2,10,035 దరఖాస్తులు స్వీకరించి వాటిని కంప్యూటరీకరించినట్లు తెలిపా రు. అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని చెప్పారు. గ్రేటర్ వరంగల్‌కు ఓడీఎఫ్ ప్లస్‌ప్లస్ నాలుగోసారి దక్కిందని, స్వచ్ఛ సర్వేక్షన్–2023లో 101వ స్థానంలో నిలిచిందన్నారు. 2014 నుంచి రూ.346 కోట్ల వ్యయంతో 3,234 అభివృద్ధి పనులు చేపట్టగా.. రూ.273 కోట్ల విలువైన 2,880 పనులు పూర్తయ్యాయని, మరో 124 అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని వివరించారు. స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద రూ.63.90 కోట్లతో 257 పనులు, ఇతర నిధులు రూ.1,643 కోట్లతో ఎనిమిది పనులు చేపట్టి మూడు పూర్తి చేశామని, విగతావి వివిధ దశల్లో ఉన్నట్లు తెలిపారు. అనంతరం ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేసి వివిధ క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. బహుకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వాన్ షమీమ్, అడిషనల్ కమిషనర్ అనిసుర్ రషీద్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

బెల్ట్‌షాపులపై టాస్క్‌ఫోర్స్ దాడి


పట్టుబడిన మద్యం బాటిళ్లను చూపుతున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

- మద్యం స్వాధీనం, నిర్వాహకులపై కేసు

ఖిలా వరంగల్ : అక్రమంగా మద్యం నిల్వ చేసి విక్రయిస్తున్న బెల్ట్‌షాపులపై ఆకస్మికంగా దాడి చేసి రూ.1,80,440ల విలువైన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్లు రమేష్, పెండ్యాల దేవేందర్ తెలిపారు. మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ పరిధి శాకరాసికుంట కాలనీకి చెందిన ఎనుగందుల రాజు, మామునూరు స్టేషన్ పరిధి తిమ్మాపురం గ్రామశివారు లక్ష్మీపురానికి చెందిన నాగప్ప శివ వేర్వేరుగా తమ ఇంట్లో భారీగా మద్యం నిల్వ చేసి విక్రయిస్తున్నారని సమాచారం అందింది. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ఆదేశాల మేరకు శుక్రవారం సాయంత్రం టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్లు రమేష్, పెండ్యాల దేవేందర్ ఆధ్వర్యంలో వేర్వేరుగా బెల్ట్‌షాపులపై దాడి చేశారు. ఈదాడుల్లో ఎనుగందుల రాజు ఇంట్లో సుమారు రూ.1,65,160ల విలువైన మద్యం బాటిళ్లు, లక్ష్మీపురం గ్రామానికి చెందిన నాగప్ప శివ ఇంట్లో రూ.15,280ల మొత్తం రూ.1,80,440ల మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని రాజు, శివపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తదుపరి చర్యల నిమిత్తం మిల్స్‌కాలనీ ఇన్‌స్పెక్టర్ టి.సురేష్, మామునూరు ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్‌కు వేర్వేరుగా అప్పగించారు.ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఎస్సై ఈ.నర్సింహారావు, మామునూరు ఎస్సై కృష్ణవేణి, కానిస్టేబుళ్లు బావ్ సింగ్, వీరన్న పాల్గొన్నారు. వరంగల్ మిల్స్‌కాలనీ ఏసీరెడ్డినగర్‌కు చెందిన గడ్డం రమేష్ ఇంట్లో రూ.51,680ల విలువైన మద్యం, మామునూరు గ్రామానికి చెందిన సల్లూరి రాజేందర్ ఇంట్లో నిల్వ చేసిన రూ.26,440ల విలువ చేసిన మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఇరువురిపై కేసు నమోదు చేసి మిల్స్‌కాలనీ పోలీసులకు అప్పగించారు.

16 కిలోల గంజాయి స్వాధీనం


నిందితుడిని చూపుతున్న సీఐ చంద్రమోహన్

కాజీపేట : కాజీపేట రైల్వే జంక్షన్‌లో అనుమానస్పదంగా తిరుగుతున్న ఓ వ్యక్తిని తనిఖీ చేయగా అతని వద్ద 16కిలోల ఎండుగంజాయి లభ్యమైందని ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్ తెలిపారు. ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ.. రైలు ద్వారా ఒడిశా రాష్ట్రం నుంచి నిషేధిత గంజాయి రవాణా చేస్తున్నారనే ముందస్తు సమాచారం మేరకు శుక్రవారం రైల్వే స్టేషన్‌లో మకాం వేసి నిందితుడు సూర్యనారాయణను అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. గంజాయిని సీజ్ చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించామన్నారు. సమావేశంలో ఎస్సై తిరుపతి, హెడ్‌కానిస్టేబుల్ ఖలీల్, కోటి, వీరమల్లు, రవీందర్, లాలయ్య, ఆయుబ్ పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

మడికొండ : గడ్డిమందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మడికొండ శివారులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు.. కాజీపేట మండలం మడికొండ గ్రామానికి చెందిన దండిగం గట్టయ్య (70) అనారోగ్యంతో పాటు అప్పులు అధికమయ్యాయి. దీంతో జీవితంపై విరక్తి చెందిన గట్టయ్య శుక్రవారం మడికొండ శివారు ఇండస్ట్రీయల్ ఏరియాలో గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి చూసే సరికి మృతి చెంది ఉన్నాడు. మృతుడి భార్య లచ్చమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజబాబు తెలిపారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ఎంజీఎంకు తరలించారు.

గూర్ఖాకు దాతల చేయూత

దోర్నకల్ : దోర్నకల్‌లో గూర్ఖాగా పనిచేస్తున్న నేపాల్‌కు చెందిన డమ్మర్ రాణా గుండె జబ్బు చికిత్స కోసం దాతలు చేయూతనందిస్తున్నారు. పేదరికానికి తోడు గుండె జబ్బు బారిన పడటం, నేపాల్ దేశస్తుడు కావడంతో రేషన్ కార్డు లేక చికిత్స చేయించుకునే ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఇటీవల సాక్షి దినపత్రికలో గూర్ఖాకు గుండె జబ్బు పేరుతో కథనం ప్రచురితం కాగా దాతలు స్పందిస్తున్నారు. నాలుగు రోజుల క్రితం వరంగల్‌కు చెందిన న్యాయవాదులు రూ.5 వేల నగదు అందించారు. శుక్రవారం దోర్నకల్ జెడ్పీఎస్ఎస్ 2005–06 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు డమ్మర్ రాణా ఇంటికి వచ్చి రూ.15 వేల ఆర్థిక సాయం అందించారు.